సంఖ్య 28680



# ఝాంసీరాణి

పాలసముద్రపు హోరు పట్టించుకోని ఫాలాక్షుడిలా ప్రిన్సిపాల్ గారు బయటి ప్రపంచాన్ని మరిచి యు.డి.సి. పుటప్ చేసిన ఫైల్సు మీద సంతకాలు చేస్తున్నారు. పి.టి.వో.ల మీద సంతకాలు పడకుండా జాగ్రత్తగా చూస్తున్నాడు యు.డి.సి. పక్కనే నిల్చుంది.

"మే ఐ కమిన్ సార్." తియ్యనిగొంతు.

"కమిన్"

వయ్యారంగా వచ్చించో సుందరి. "నమస్కారంసార్"

"నమస్కారం, ఏక్లాసమ్మా?" కళ్ళద్దాలు తప్పించాడు.

"నేను.... నేనూ .. "

"ఫరవాలేదు చెప్పమ్మా!"

"నేను స్టూడెంటును కాదండీ"

ఆశ్చర్యంతో అద్దాలు ప్రిన్సిపాల్ కళ్ళ కతుక్కున్నాయి.

"నా పేరు కుమారి ఝాంసీరాణి...."

"భాగ్యనగర్ కాలేజి నుండి వస్తున్నారు. హిందీ లెక్చరర్ ...." పూర్తి చేశాడు ప్రిన్సిపాల్

ముగ్గురి పెదాల మీద చిరునవ్వులు.

"సారీ మేడమ్ పోల్చుకోలేక పోయాను. డిగ్రీ కాలేజిల్లో స్టాఫు మెంబర్స్‌ను, స్టూడెంట్సును పోల్చి చెప్పడం కష్టమే..."

"సహజమే; స్టూడెంట్సు గూడా చిన్న పిల్లలు కాదు గదాండీ?" కూచుంది.

"ఇప్పుడు జాయినౌతున్నారా?"

"ఔనండి" జాయినింగ్ రిపోర్టు రాసిచ్చింది.

హిందీ డిపార్టుమెంటు కెళ్లారిద్దరూ

"వీరు మిస్టర్, చక్రధర్ మీడిపార్టుమెంటు హెడ్. మంచి క్రికెటర్, కవి గూడా టూ ఇన్ వన్ అనుకోండి." పరిచయం చేశాడు ప్రిన్సిపాల్

"లెక్చరర్ కాబట్టి త్రీ ఇన్ వన్" నవ్వేసింది.

"వీరు కుమారి ఝాంసీరాణి. మీడిపార్టుమెంటే. భాగ్యనగర్ కాలేజి నుంచొచ్చారు. ఇహ మీ పోర్షన్లకు ఢోకాలేదుగా" అని వెళ్లిపోయారు ప్రిన్సిపాల్.

హిందీ డిపార్టుమెంటులో మరిద్దరు లెక్చరర్లు, అటెండర్ పరిచయమయ్యారు.

తలెత్తి చూచిన చక్రధర్ మొహం కళ తప్పింది.

ఈ విడింకా కుమారిగానే పిలిపించుకుంటుందే.... చక్రధర్ అనుమానం.

సాయంత్రం ఐదైంది. గుంపులు గుంపులుగా విద్యార్థినీ విద్యార్థులు వెళ్తున్నారు. టేకు వనంలో రాళ్లవాన పడుతున్నట్ల నిపించింది. పావు గంటలో అంతా వెళ్లారు. డిపార్ట్మెంటులో ఇద్దరే మిగిలారు.

"మళ్లీ నిన్ను చూస్తాననుకో లేదు" ఝాంసీరాణి గొంతు పిల్ల కోకిల స్వరమైంది "అంతా భగవదేచ్ఛ. ఎక్కడ దిగావు ఝాంసీరాణి?" చక్రధర్ పలకరింపులో ఉత్సాహం, ఉదాసీనత.

"బంధువుల ఇంట్లో. ఇల్లు దొరికే దాకా అక్కడే ఉంటా"

మరింకేం మాట్లాడాలో ఇద్దరికీ తోచలేదు. ఉప్పొంగిన హృదయాలకు గాలి బరువుగాతోస్తుంది, ఎన్నో మాట్లాడాలి. కాని.... ఎలా?

కొంతసేపు నిశ్శబ్దం.

"రేపాదివారం గదా!" చక్రధర్ కళ్లలోకి చూచింది.

"ఔను, సెలవు"

"నీ అడ్రసిస్తావా"

"ఎస్...."

గతం కళ్లముందు కొచ్చింది.

"ఉగాది కవితల పోటీల్లో ప్రథమ బహుమతి విజేతకు అభినందనలు"

ఝుంఝుంసీరాణి మాటల్లో ముత్యాలొలికినట్టనిపించింది చక్రధర్‌కు.

"థాంక్స్!" వార్త పాతదైనా ఆమె అభినందనలు కొత్తవి కాబట్టి ఆహ్వానించాడు.

మిత్రులూ, క్లాసుమేట్సూ, ఎక్కడ కనబడితే అక్కడ అభినందనలందజేస్తున్నారు. ఆమె మాత్రం క్లాసు రూంలో అందజేసింది.

"చదివేది హిందీ ఎమ్మేయైనా మన చక్రధర్‌కు తెలుగు సాహిత్యంలో మంచి భవిష్యత్తుంది." ప్రొఫెసర్ ఆశీస్సులు పూలజల్లులా కురిశాయి.

ఝాంసీరాణి పక్కన నడుస్తుంటే కొత్త ప్రపంచంలోకి వెల్తున్నట్టనిపిస్తుంది.

"బధాయీభాయ్!" వెనక నుంచి వచ్చి వీపుతట్టాడు రవీదంర్‌సింగ్.

"ధన్యవాద్ భాయ్!....." చక్రధర్ మాట పూర్తికాక ముందే పరుగెత్తాడు రవీందర్‌సింగ్–సిటీ బస్సుకొరకు.

"అలా పార్కుకెల్దామా!" ఝాంసీరాణి కళ్లు విచిత్రంగా తిరిగాయి.

పరేడ్ మధ్యలో స్వల్పవిశ్రాంతి తీసుకుంటున్న మిలటరీ బటాలియన్ లాగుంది పార్కు. అమావాస్య చీకట్లను మెర్క్యూరీ లైట్లు తరిమేస్తున్నాయి. ఆకాశం వాకిలిమీద చుక్కల ముగ్గులు పరుచుకున్నాయి. రకరకాల పువ్వులు సువాసనలను వెదజల్లుతూ కిలకిలలు రువ్వుతున్నాయి.

"చెప్పు ఝాంసీ విశేషాలు!" చక్రధరే పలుకరించాడు.

ఏంచెప్పాలి, ఎలాచెప్పాలి...తోచలేదు. ఉత్సాహం మాటల రూపు దాల్చడం లేదు.

'మన పరీక్షల గురించి ఆలోచిస్తున్నావా?'

'అందేకాదు చక్రధర్ నా ఊహల గువ్వలకు రెక్కలొచ్చినట్టనిపిస్తుంది'

'ఎందుకూ?,

'నా క్రికెటర్ చక్రధర్‌లో కవిని చూస్తున్నందుకు..... ''గ్గలు సింగారించుకున్న ముఖార విందము ఇంకేవో భావాల్ని

రేకెత్తిస్తుంది.

"నిన్ను నాగుండెల్లో దాచుకున్నాను ఝాంసీ... నిన్నారా ధిస్తున్నారు. కాని.... కాని...."

ఝాంసీ గులాబి చేతులతని పెదాలకడ్డొచ్చి మాట్లాడనీయ లేదు. అతని మాటలు వరాల మూటల్లా గున్నాయి. శతకోటి సంగీతస్వరా లొకేసారి పలికాయి;

"రేపోసారి మాఇంటికి రావాలి చక్రీ!"

"రాణి గారి ఆజ్ఞ జవదాట గలనా?"

◆ ◆ ◆

చిన్న సైజు రాజదర్బారులాగున్న బంగళాలో చడీ చప్పుడు లేదు. మిరుమిట్లుగొలిపే గోడల రంగులు గంభీరతను పులుముకు న్నాయి. సోఫాసెట్లు కాపలాకాస్తున్న వస్తాదుల్లా గనిపించాయి చక్రధర్‌కు.

"నమస్తేజీ!" ముకుళిత హస్తాల పెద్దమనిషి వెంట ఝాంసీరాణి వయ్యారంగా వస్తుంది నిమ్మకాయలు నిలుపగల మీసాలు, భారీ విగ్రహం....బలహీనుడు జడకునేలాగున్నాడు పెద్ద మనిషి.

"వీరు చక్రధర్. మా క్లాసు మేటు; మంచి క్రీడాకారుడు, అంతకు మించిన కవి...."

"చాలా పొగడ్తలు" పరిచయ వాక్యాలు పొడగించడ మిష్ట మన్పించలేదు చక్రధర్‌కు.

"మా నాన్న రఘువీర్‌సింగ్.... ఈ మధ్యనే మిలటరీ

నుండి రిటైరయారు"

నమస్కారాలైంతర్వాత రఘువీర్‌సింగ్ కళ్లు చక్రధర్ నాపాద మస్తకం పరిశీలించాయి

"మీ ప్రేమ వ్యవహారమంతా చెప్పింది బాబూ మా ఝాంసీ, కాని కులం గోత్రం గురించి తెలీదంది. ఎంత బోళా మనిషో చూడు" ఆయన నవ్వులో క్షత్రియ ఠీవి మెరిసింది.

"ఈ రోజుల్లో కులంపట్టింపు లెక్కడి వండీ? ఐనా చెబుతు న్నాను. నేను హరిజనుణ్ని. మా నాన్న వ్యాపారం చేస్తు న్నారు. అన్నయ్య ఆర్డీవోగా పంజేస్తున్నారు. మా ఊళ్లో సొంత బంగళా, పొలమూ ఉన్నాయి"

ముసలాయన ముఖం జేవురించింది.

"మేము క్షత్రియులం నాయనా? మా అమ్మాయి పొరబ డింది. చిన్నపిల్ల గదా! ఆ.... బాగా చదువుతున్నావా!" మాటల్లో మార్పు.

చక్రధర్, ఝాంసీరాణి మొహాలు మిట్ట మధ్యాహ్నం కలు వల్లాగయాయి.

"మీ ఉద్దేశ్యం నాకర్థం కాలేదు. ప్రేమకు కులాలడ్డు రావుగ దండీ!" తేల్చుకోవాలనుకున్నాడు చక్రధర్.

"కాని పెళ్లనేసరికి అన్నీ ఆలోచించాల్సిందే." మాటల్లో కరుకదనం.

చక్రధర్ ప్రయత్నం వీడలేదు.

"మన శాస్త్రాల్లో కులాలు లేవు. కొందరు స్వార్థపరు...."

'గుడ్డొచ్చి తల్లి నెక్కిరించిదట. కాకమ్మ కబుర్లు వేరు; నూరేళ్లపంట పెళ్లి సంగతి వేరు"

'కాకమ్మ కబుర్లు కావండీ!"

"కాపోతే కోకిల కూతలా?"

"మహా పతివ్రత అరుంధతిదేం కులమో తెలుసాండీ? అవిడ భర్త..."

"నేనవన్నీ వినదల్చుకోలేదు. నా కూతుర్ని హరిజనుడికి కట్టబెట్టలేను. నీ మాటలన్నీ సినిమాలకూ నవలలకూ పనికొస్తాయి. ఐనా నీకెంత ధైర్యం...." చెయ్యి మీసం మీది కెళ్లింది

"ఇదన్యాయం నాన్నా! మీరిలా మాట్లాడ్తారనుకోలేదు" ఝాంసీరాణి ధైర్యం భయాన్ని అణిచేసింది.

"నీకింత ధైర్యమెక్కడి నుండొచ్చిందీ? తక్షణం నువ్విక్కడి నుండి లేచిపో.... పో...."

తండ్రి గర్జనలకు బెదిరిన లేడిపిల్లలా పరుగెత్తింది. ఝాంసీరాణి-

నాల్రోజుల తర్వాత తెలిసింది ఝాంసీరాణి పెళ్లి రవీందర్ సింగ్‌తో సెటిలైందని. ఝాంసీరాణి కాలేజికి రావడం మానేసింది.

చివరిపరీక్ష నాడు రవీందర్‌సింగ్ శుభలేఖ అందించి "తప్పకుండా మా పెళ్లికి రావా" అన్నాడు.

ఝాంసీరాణి పెళ్లి కళ్లారాచూచి-ఆమె బేలతనానికి నవ్వుకున్నాడు చక్రిధర్.

ఊరికొచ్చాం తర్వాత పెళ్లి సంబంధాలెన్నో వచ్చాయి.

అమ్మానాన్నల ఒత్తిడి పెరిగింది.

♦ ♦ ♦

బాలభాస్కరుని బంగారు కిరణాలు భూదేవిని గిలిగింతలు పెడుతున్నాయి. కిటికీలోంచి తోసుకొచ్చి ఝాన్సీరాణి బుగ్గల్ని నిమిరాయి. రాత్రి అల్లిబిల్లి ఆలోచనలు నిద్రకు దూరం చేశాయి. చురుక్కు మనగానే లేచి త్వరత్వరగా తయారైంది. గుండెల్లో ఏదో గుబగుబ.

సైనుబోర్డు పుణ్యమాని ఇల్లు కనుక్కోవడం కష్టం కాలేదు.

"వెల్‌కం ఝాన్సీరాణీ!" చక్రధర్ ఆహ్వానం ధైర్యమిచ్చింది.

స్నానానికి బయల్దేరుతున్నాడు కాబోలు షర్టులేదు. భుజమ్మీద తువ్వాలుంది.

"ఐదు నిముషాలు ..." కుర్చీచూపించి లోపలి కెళ్లాడు.

వారపత్రిక తిరిగేస్తుంటే చక్రధర్ కవిత కన్పించింది. కవిత చదివిన అనుభూతి ఇల్లంతా చూడమంది.

చక్రధర్ అదృష్టవంతుడు. ఇంటికి దీపం లాంటి ఇల్లాలు దొరికినట్టుంది. షెల్ఫులో బహుమతులు, గోడల మీద కాలెండర్లు, ఫోటోలు అందంగా అలంకరించబడ్డాయి.

ఇంకేదో ఫోటో కొరకు వెతుకుతునాయి ఝాన్సీ కళ్లు.

"ఏమిటి టీ నువు తెస్తున్నావ్!" చక్రధర్ కెదురెళ్లి టీకప్పందు కుంది. చక్రధర్ పెదాలమీద చిరునవ్వు మెరిసి మాయమైంది

"ఎనిమిది సంవత్సరాల తర్వాత కలిశాం. చెప్పు ఝాన్సీ

విశేషాలు. రూంకొరకు వెతుకుతున్నావా?"

"వెతికితే మనిషిలోతు తెలీదు గాని రూము దొరక్కేం జేస్తుంది? ఇంత మిత్రద్రోహం చేస్తావనుకోలేదు." ఝాంసీరాణి మొహం వాడినపూవైంది.

"మిత్రద్రోహమా? నెవ్వర్!"

"ఐతే నీ పెళ్లి శుభలేఖ ఎందుకు పంపలేదు? నేను నీ ఇల్లు వెతుక్కుంటూ వస్తే కనీసం నీ శ్రీమతి నన్నా పరిచయం చేయలేదు."

"నా పెళ్లికి శుభలేఖ తప్పకుండా పంపిస్తా! శ్రీమతి రాగానే ముందుగా నీకే పరిచయం చేస్తా" వరమియ్యని దేవుని కోపం వెయ్యేళ్ళు తపస్సుచేసిన అమాయకుడి లాగుంది చక్రధర్ వాలకం.

"ఐతే "

"నేనింకా బ్రహ్మచారినే కాని పెళ్లైన బ్రహ్మచారిని కాను!"

చక్రధర్ ఎత్తి పొడుపులో

"నాకు పెళ్లిగాక ఒంటరిగా ఉన్నా, నువ్వు పెళ్లై కుమారిగా ఉన్నా" వన్న ధ్వని ఉంది.

"ఏం, ఎందు కింకా పెళ్లి చేసుకోలేదు?"

గాఢమైన నిట్టూర్పు వెలువడింది చక్రధర్‌లోంచి.

"నేను ఎమ్మే చదివేప్పుడో దేవత నా హృదయ మందిరాన్ని చిందరవందర చేసి తిష్ట వేసుక్కూచుంది. అందుకే మరొకరికి చోటు దొరకలేదు."

గుండెలు పిండినట్టనిపించిదావిడకు.

నువ్వు కుమారి వెలా అయావు?'' నిర్మోహమాటం:
'విధి నన్నో చట్రంలో నలిపేసింది చక్రధర్!''
'అదెలా?''
మా నాన్న నెదిరించే ధైర్యం లేక ఇష్టం లేని పెళ్లికి తల
?'' ఝాంసీరాణి కళ్లుతడై పోతున్నాయి. ''తొలి రాత్రి
చవిచూడక ముందే రవీందర్‌సింగ్ ఒకేటడు రక్తం
పరలోకంలో కెళ్లిపోయాడు.... పోతూ నాకు మరో పెళ్లి
లనీ అంతవరదాకా కుమారిగానే చలామణి కావాలని చివరి
వెలిబుచ్చాడు.''
''అరెరే ... ఆతర్వాత.''
''కుమలి కుమిలి నాన్న ఈలోకం లోంచి వెళ్లిపోయాడు.
మరణాలకు సాక్షీభూతమైన నామనస్సు పిరికితనాన్ని
సింది. ధైర్యంగా నిలదొక్కుకుని ఉద్యోగం వెతుక్కు
ు...' ఇహ చెప్పలేకపోయింది.
బయట మోటారు శబ్దమైంది. టాక్సీలోంచి దిగుతున్న వారిని
చిన్న పిల్లాడిలా గంతేశాడు చక్రధర్.
వాళ్లన్న నీలాంబర్ ఆర్డీవో, వదిన పద్మజనూ పిల్లల్ని
సీరాణికి పరిచయం చేశాడు.
''ఉత్తరం రాస్తే స్టేషన్‌కొచ్చే వాడిని గదన్నయ్యా!'' బుజ్జి
చంకలేసు కున్నాడు చక్రధర్.
''నాకీవూరికే ట్రాన్స్ ఫరైందిరా! ఇటు ఆర్డర్ కాయితం
లుంచి అటు రిలీవ్ చేశారు. జాయినింగ్ టైం వాడుకోవద్దని

ంకేంచెయ్యాల్రా?'' అన్నాడు నీలాంబర్ సామాన్లు
సర్దిస్తూ:
" ఝాంసీరాణినెక్కడో చూశానయ్యా మరిదీ!"
ంది.
ఈమెను చూల్లేదుగాని వదినా; ఈమె ఫోటో నా వద్ద
ఉంది!''
ంతే ఆమేనే ఈమె. ఈమె ప్రేమ కొరకేగదూ నీతప
''నోరెళ్ళ బెట్టింది పద్మజ.''మరీవిడకు పెళ్లైంది గదా!''
అవునొదినా ఈవిడ పెళ్లైన కుమారి''
"ఆదెలారా!'' నీలాంబర్.
ంతా చెప్పాక
''ఇహ ఆలస్యం వద్దు. చక్రధర్ ముక్కుకు ముగదాడేయా
'' తీర్పునిచ్చింది పద్మజ. వెంటనే ఝాంసీరాణిని ఒడిలో
కుంది. ఎంత వద్దన్నా తోసుకొస్తున్న అశ్రుబిందువులు
సీరాణి చెంపల్ని తడిపేస్తున్నాయి.
సిగ్గుపడి పోతున్నాడెందుకో చక్రధర్
''సిగ్గు పడ్డం మా చెల్లాయి సొత్తయ్యా మరిదీ!'' మంద
ంది పద్మజ-కిలకిలలు రువ్వుతూ.
చక్రధర్ వాడి చూపులు ఝాంసీరాణిని కొరుక్కుతింటుంటే
త ముఖపద్మం సిగ్గుల భారంతో వంగింది.